# మీమాంస

మనకు శిక్షా వ్యాకరణ నిరుక్త జ్యోతిష తర్క మీమాంస అని ఆరు శాస్త్రాలున్నాయి. మరో ఆరుగూడా వున్నాయి. తీరుబాటున్నప్పుడల్లా పండితులు ఆశాస్త్రాలలో యేదో ఒకటి తీసుకొని చర్చించేవారు. పండితుడు అంటే అన్నీ చదివి తెలుసుకుని యితరులడిగితే చెప్పగలిగినవాడు. విద్వాంసుడు అంటే బాగా చదువుకున్నవాడు, బోధనా శక్తిగలవాడు అని అర్థం చర్చించుకునేందుకు మనకు చాలా సాహిత్యం మూలబడి వున్నది.

వ్యాసమహర్షికి నలుగురు ప్రియ శిష్యులుండేవారు— వారికి పనికల్పించి, వేదవిభజనచేశాడు వేదవ్యాసుడని పేర్గాంచాడు ఆనలుగురిలో జైమిని అనే శిష్యుడు వీలున్నప్పుడల్లా గురువుతో వాదనకి దిగేవాడు యెదురు చెప్పేవాడు చివరికి గురువునను కరిస్తూ జైమినీ భారతం గూడా కవనం అల్లాడు ఓటమి అనేది అంతతేలికగా అంగీకరించడు తక్కిన ముగ్గురూ పైల, వైశంపాయన మరొక శిష్యుడు జైమిని తెలివి తక్కువనూ, తొందరపాటునూ అహంకారానీ చూసి వినోదిస్తూ, సంపాయించాల్సిన జ్ఞానంచాలావున్నదని, గురువుకేచాలా తెలుసనీ నమ్మి ఆయన్నే అంటిపెట్టుకుని వున్నారు.

ఓనాడు మాయా అనే తత్త్వబోదచేస్తూ, విడమరిచి చెపుతూ. వ్యాసభగవానుడు స్త్రీ అనేది శక్తివంటిదనీ ఆకర్షిస్తుందనీ చెపుతూ విద్వాంసమపి కర్షతి అన్నాడు.

త్రిగుణాలను మూడినీకలిపి మాయా అంటారు. ఓమ్ అనే శబ్దంలో మూడక్షరాలున్నాయి అయుమ్ కలిపితే ఓమ్,

అలాగే సత్త్వరజ తమ కలిపిమాయా అయింది ఆపదం స్త్రీ వాచకం గనక మాయా వోడిస్తుంది విద్వాంసునీ వదలదు

మాయనుగెలిచినవాడు లేడూ, మరి మరి నీవు చూడూ అనినవ్వుతూ స్త్రీ విద్వాంసు నీ లొంగదీస్తుంది అన్నాడు-

జైమిని లేచినిలబడి "విద్వాంసం నాపికర్షతి" అన్నాడు తక్కినశిష్యులు నోరుదెరిచి చూశారు-

వీడికి బుద్ధి రాదేమో ఒకసారైపాయెగా అనుకున్నారు యెందుకనంటే జైమినిగానం చేసిన భారతంలో పాండవులు పాండవులు యెక్కడికక్కడ ఓడిపోతూ, ధుర్తరాష్ట్రిలు గెలుస్తూవచ్చారు- కవిషుడు భరించలేక మోసంచేసి యెలాగో పాండవులను గెలిపించాడు గొప్పగా కవనంఆల్లాననుకుని గురువుకి వినిపించాడు గురువుతో వాదించి వోడిపోయాడు ఓడినవాడు తన గ్రింధాన్ని తగలబెట్టాలి గురువాజ్ఞ మీద మా డొంతుల గ్రింధం తగలబెట్టాడు జైమిని గురువు జైమిని దుఃఖం చూడలేక మిగిలినది అట్టి బెట్టుకొమ్మన్నాడు ఆ చివరి జైమినీ భారతం లోదే బభ్రివాహన చరిత్రి.

వ్యాసమహర్షి నవ్వి జైమినిని కూచోమని అనాటి ధ్య యనం పూర్తి చేశాడు కారుమబ్బులు కమ్మినాయి వర్షంమొదలై కుంభవృష్టి కురిసివెలిసింది ఒకమ్మాయి నిలువునాతడిసి, తడి తలతోతడి బట్టతో లొపలి కొచ్చింది-

ఈరాత్రికి ఆశ్రియమిస్తే, తెల్లారుతూనే వెళ్లిపోతాను గురూ దారికానరావటం లేదు అంతా నీటిమయం చీకటి మళ్లా వర్షం పడేట్టున్నది అన్నది

గురువు జైమిని వంక చూశాడు-

జైమినిలేచి ఆమెను వెంటబెటుకెళ్లి, ఆమెకో పర్ణశాల చూపించి వచ్చాడు అందరూలేచారుజైమినికి నిద్రబట్టలేదు పాడిబట్టలు కట్టుకున్నాదో లేదో, ఏమైనా తిన్నదోలేదో, యెంత దూరా న్నుంచి నడిచి వచ్చిందో, అలిసి పోయిందేమోనని ఆరాట పడ్డాడు, లేచివెళ్లాడు,

పూరిఁటితలుపు వేసివున్నది కొన్ని ఆకులు పీకి, పూరి పీకి. బొంగులు విరిచి కప్పునుండి లోపలికి దూకాడు జైమిని.

పాకలోమూలగా చిన్న ప్రమిదలో దీపం మినుకుమినుకు మంటున్నది వ్యాసమహర్షి ధ్యాన నిమగ్నుడై కూచుని కంట బడ్డాడు జైమినికి

మరునాడు అధ్యయనం మొదలైంది జైమిని నిలబడే వున్నాడు యేమిటన్నట్టు చూశాడు గురువు-

'విద్వాంస మపికర్షతి కరతి కర్షత్యేవ' అంటూ గురువు యెదుట సాష్టాంగ పడ్డాడు, యవ్వనుడైన జైమిని-

అలాగే మరొకసారి గురువుతో వాదన వేసుకున్నాడు

దైవము జీవులలో వున్నాడంటున్నారు- ఈశరీరాన్ని ఆశ్రయించుకుని వున్నాడంటున్నారు దాన్నిబట్టి చూస్తే జీవుడు మంత్రశాస్త్రప్రకారం. యోగశాస్త్ర ప్రకారం కొన్ని శక్తులు సంపాయించి, జీవుడు దైవముతో సమానుడు కాగలడు అంతశక్తిమంతుడై దైవాన్ని అధిగమింగ గలడు అనేదాకా వెళ్లాడు జైమిని-

వీడూ శరీరవాది ఆత్మవాది కాదు ఆత్మను గుర్తించలేక పోతున్నాడు అని జాలిజెందాడు

జైమినీ! నీవితండవాదన బాగానేవున్నదిగానీ జీవునికి మృతి. నాశనము అనేవివున్నాయి ఆత్మకు నశింపులేదు, పంచభూతాలూ ఆత్మనుండే విడిబడి ఆత్మయిచ్చే శక్తితోనే పనిచేస్తున్నాయి జీవుడు నిత్యుడు సర్వసాక్ష అనంతుడు సహస్రబాహుకాగలడా జీవుడు అమానుష శక్తులు సంపాయించి దైవముతో సమానం కాగలడేమోగాని దైవముకాగలడా అంత టావున్న దైవములో లీనమైపోతాడు పుట్టుకతోనేచావూవున్నది దైవానికని చెందవు చూపుతారా అని యోగంద్వారా షట్ చక్రవర్తులనూ, మహామహిమలు చూపిన పతివ్రతలనూ, ఆ చంద్రతారార్కం పేరు తెచ్చుకున్నవారిన. అమానుషశక్తులు సంపాదించి ప్రజలను నమ్మించి పోయినవారి నీ మహిమలు చూపి అమాయకులను పాదాక్రాంతులను చేసుకున్నవారినీ అలా చూపి వారిప్పుడు లేరు నశించి పోయారు దైవానికి నాశము లేదు అన్నాడు.

గురూ! మీరు వాదనతో గెలుస్తారు- అన్నాడు జైమిని

పోనీ దానిలోనూ నువ్వు అధిగమించు అని నవ్వాడు గురువు-

అలాటిజైమిని వంటి మీమాంసాజ్ఞానమున్నవాడు వున్న వూళ్లో ఒకయింట్లో, జనులు గుమిగూడి మీమాంసలో పడ్డారు ఎవరికి చేతనైనట్టు వారు వాదిస్తున్నారు అంశమేమనగా, పెళ్లి అయినట్టా కానట్టా? అత్తిలోభాగం ఆమెకి యివ్వాలా

అక్కర్లేదా. యివ్వాళలందామన్నా చెందుతుందా చెందదా: వట్ట
వ్యవహారం హక్కున్నదా లేదా:

విషయబిత్తీయము, దానిపేరే అముక్త మాల్యద అనే
కావ్యంలో యేదేవుడు గొప్పవాడు అని వాదించి తేల్చమన్నా
డట. హరునొకడన, ఉమ నొకడవ, పరమేశ్వరు డొకడవ
హద్దైవ తెలవ.

అలాగా, అసలు, పెళ్లంటూ జరిగేతగదా భాగం. అని
వచ్చాడొక శాస్త్రీజీ.

యెందుకు జరగలేదు: జరక్కముందే యెందుకు పంగ
మానికి పోయింది: మగవాడు పిలిచినా వెళ్లగూడదు. అన్నా
డో శర్మ

మొదట చేసుకుంటాననే సూచింఛాడు, తీరా అవద
వచ్చాకటలాయించాడు వోఘాయిత్యానికి తలపెట్టింది మాణాన్న
అస్త్రిలో సెంటుభూమి నీకుచెందదు అంటానారెక్కాల కష్టం
నిన్ను డిజోన్ చేస్తాము అన్నాడు అందుకని చేసుకోను అన్నా
డట అన్నాడో సంఖ్యాశాస్త్ర వేత్త

వాళ్ళట్లా అన్నారా! పెళ్లికొడుకే కల్పించాడా: తెలాలి
అన్నాడో జొగినాథం చయనులు

వాడికే ఆలోచన లేదేమో! అన్నాడో దీక్షితులు

పోనీ ఆమెనే అడుగుదాం: అన్నాడో తీర్ఫరి

యేమని అడుగుదాం: అన్నాడోశంకాకులుడు

హక్కువున్నదా లేదా నీకూ? వెళ్లెందాలేదా? ఋజువు చేయగలవా అవటాఅని అన్నాడోవృద్ధు.

వెర్రి వాళ్ళల్లే వున్నారరా౹. వెఱ్ఱిమాటలేం? ఇవ్వకుండా యెగేసినా ఆమెకు పోయె దేమీలేదు. మునిస్పవల్ చెత్తలాగా చాలా ఆస్తి రొఖ్ఖం ఆమెపేరపోగు వట్టాయిదేంటోనో షేర్లు న్నాయి. చిట్‌ఫండ్ వస్తుంది- బిడ్డలంతా సంపానవరులై నారు. అన్నాడో పొలిటీషియన్ గురువువేషం చేసి స్వామి అని పిలి పించుకుంటూ వెట్టుకొస్తున్నాయన్నాడు.

తర్జన భర్జన లెందుకర్రా? పోయి అడిగొస్తే తీరిపోలా? నేనంతాయేర్పాటు చేస్తా, నేను డిస్కోర్సు యిచ్చేవాడు మన మధ్యవుంటుంది, దిలాసాగా అని భరోసాయిచ్చాడు స్వామి.

అంతా పథకం ప్రకారం జరిగింది.

తీరా అమెనడిగితే నవ్వింది.

నాకూ్కడా యిలాగే కుతూహలంగా వుండేది, శంకర భగ వత్పాదులూ మండనమిశ్రుడూ యేవిషయం యెత్తివాదించు కున్నారూ అని, మండనమిశ్రుడెలా ఓడిపోయాడో? అని కొన్నాళ్ళకి తెలిసింది. వాళ్ళిద్దరి పూర్వమీమాంస యెత్తుకున్నా రని. కర్మకాండలులేని జీవుడు దైవాన్ని చేరలేడంటాడు మండనమిశ్రులు.

కడుపేదలకు, నిరుపేదలకు పశుపక్ష్యాదులకు కర్మకాండ లేవీ? వారంతా దైవాన్ని చేరటం లేదూ? యెటు పోతున్నారు?

చోటీదీ: సర్వం ఖవ్విదం బ్రహ్మ: యెవరిశక్తి కొద్దీవారేదో వేసుకుంటాడు. మరికొందరు తెలివితో కల్పిస్తారు. అనుయాయులు చేరుతారు భక్తులౌతారు. నమ్మేవారు చేరుతారు. షట్టుకొచావూ రెండు పండగలే రెండూ సమానమే ఆడపిల్ల కలగగానే యేడ్చేవాళ్లూ వున్నారు మండనమిశ్రా! కొడెదూకకు గాయత్రీవుపదేశం చేయరే! కాని అది పెరిగి పెద్దదై ప్రజాసేవచేసి తనవంటి చతుష్పాత్తులను సృష్టికూడా చేయగలుగుతుంది. సంధ్యవారుస్తూనే భార్యకు కన్నీరు తెప్పించగల నిష్ఠాపరులున్నారు. యేనీళ్లుపవిత్రమైనవీ కన్నీరా కార్చిన నురా:

చివరికి మండనమిశ్రుడు వాదించలేక ఓటమి ఒప్పుకుని, ఒప్పందం ప్రకారం మంత మార్చుకుని సన్యసించి శంకర భగవత్పాదుల శిష్యుడై నాడు ప్రాప్తేనలభ్యం లభతే మనుష్య: అన్నదిథాటీగా.

అదేం జవాబమ్మాయ్! కర్ర విరక్కుండా పాముచావకుండా, అని విసుక్కున్నాడో శతవృద్ధు

ఇదంతా అదృశ్యరూపంలో చూస్తూ వింటున్న జైమిని, చల్లగా వెళ్లి గురువును చేరాడు. సవిస్తరంగా అంతా చెప్పి జవాబుకావాలన్నాడు.

ఇవ్వక్కర్లేదు అనే వుద్దేశంతో తీర్మానం జరిగిపోయింది ఆమెవల్లలాభాలు పొందామే! ఇవ్వాలనుకున్నదని, నలుగురెదుటా నాటకమన్నా ఆడకపోతేబావుంటుందా అనుకుని మీమాంస అందుకున్నారు. సహజంగా నటించారు. తక్కినదంతా

మాయ. యెలాగంటె చరిత్రలో యిలాటి ఆధారాలున్నాయి. గణితశాస్త్రవేత్తలయి ఖగోళశాస్త్రంలో దిట్టలయినవక పరదేశీయు లంధురూ బిరుదిలిచ్చి సన్మానం చేశారు. అందరూ ఆ పరదేశీ యుని సత్కరిస్తుంటే మనం పూరుకుంటె పరువుకాదా అనుకుని, ఆగణితశాస్త్రవేత్త స్వదేశీయుడు తమదేశీయునికి కొంతభూమి వుచితంగా యివ్వాలని తీర్మానించారు. కాని ఆ భూమి తమ్ము నన్నాడు స్వంతదారు. అదంతా తగాయిదా అయింది, ఇదంతా శాస్త్ర వేత్తకు చేరింది, ఆయన తగాయిదా ఆపేయండి నాకేమీ యివ్వక్కర్లేదు నాటితీసుకో వాలనిలేదు అని తగా యిదా పరిష్కరించాడు.

అంతా మాయా! అన్నాడు వ్యాసమహర్షి

-/*/-